# పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# నలువది సంవత్సరములు



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest; Alastair Paterson

దత్తత చేసుకున్న వారు: Lyn Doerksen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2021 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.



దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తీయులనుండి రక్షించినపుడు మోషేయు ప్రజలును కలిసి దేవునిని ఆరాధించి ఆయనను ఈవిధముగా గానము చేశారు. “యెహోవానుగూర్చి గానము చేసెదను, ఆయన మిగుల అతిశయించి జయించెను. హల్లెలూయా! దేవునికి స్తోత్రము కలుగును గాక!”





వారు అరణ్యములో మూడు దినములు ప్రయాణము చేసిన తరువాత వారు దప్పికగొన్నారు. వారు మారాకు వచ్చినపుడు ఆ చేదు నీటిని త్రాగలేక మోషేపై సణిగారు. అయినను దేవుడు వారియెడల దయను చూపించి ఆ నీటిని మధురముగా మార్చాడు.



ఇశ్రాయేలీయులు ప్రతిదానికి సణగడం మొదలుపెట్టారు. ఐగుప్తులో మేము తృప్తిగా  ఆహారం భుజించాము, ఈ అరణ్యములో ఆహారము లేక  మేము చనిపోయేలాఉన్నాము అని వారు దేవునికి వ్యతిరేఖముగా మాట్లాడారు. ఆ సాయంత్రమున దేవుడు పూరేడు పక్షులతో వారి ప్రాంతాన్నినింపాడు. ప్రజలు వాటిని తిని తృప్తిపొందారు.



మరుసటి ఉదయం
దేవుడు ఆకాశమునుండి
మన్నాను కురిపించాడు.
దాని రుచి తేనెతో కలిపిన
అపూపములవలె ఉండింది.
ప్రతిఉదయకాలమున

దేవుడు తన
ప్రజలకు సరిపోయినంత
మన్నాను కురిపించి వారిని
అరణ్యములో అద్భుతముగా
పోషించాడు.

దేవుడు ఆదినమునకు కావలసిన మన్నాను అదేరోజు కురిపించేవాడు. మరుసటి రోజు అది పురుగుపట్టి కంపు కొడుతుందని దేవుడు చెప్పినప్పటికి కొందరు దేవునికి మాటను పట్టించుకొనక ఎక్కువ మన్నాను కూర్చుకొన్నారు.



దేవుడు చెప్పినట్టే అది పురుగుపట్టి కంపుకొట్టింది. విశ్రాంతిదినమున మన్నా దొరకలేదు. ముందటిరోజు కూర్చుకొన్న మన్నాను ప్రజలు తిన్నారు.



దేవుడు
అరణ్యములో తన
ప్రజలకు ఆహారమును
మంచినీటిని అనుగ్రహించి
వారిని అద్భుతముగా
పోషించాడు.



తమ శత్రువులైన
అమాలేకీయుల
దాడినుండి దేవుడు
తన ప్రజలను కాపాడాడు.
మోషే దేవుని కఱ్ఱను పట్టుకొని
తన చెయ్యి పైకెత్తినపుడు
ఇశ్రాయేలీయులు అమాలేకీయులను
జయించారు.





దేవుడు ఇశ్రాయేలీయులతో “మీరు నామాటను విని విధేయత చూపినయెడల, మీరు నాకు ప్రత్యేకమైన జనముగా ఉందురు” అని అన్నాడు. అప్పుడు ప్రజలు మోషేతో “దేవుడు చెప్పినదంతయు మేము చేసెదము” అని ఉత్తరమిచ్చారు. వారు బయలుదేరి సీనాయి పర్వతమువద్దకు రాగా మోషే దేవుని కలిసికొనుటకు పర్వతము మీదికి వెళ్ళాడు.



మోషే పర్వతముపై
నలువది దినములు
దేవునితో గడిపాడు.
దేవుడు పది ఆజ్ఞలను
రెండు రాతి పలకలపై
వ్రాసి తన ప్రజలు
ఏలాగు జీవించవలెనో
మోషేకు చెప్పాడు.

1. “నేను తప్ప వేరొక దేవుడు
   నీకు ఉండకూడదు.”

2. “విగ్రహములను
   చేయకూడదు, వాటిని
   పూజింపకూడదు.”

3. “నా నామమును
   వ్యర్థముగా
   ఉచ్చరింపకూడదు.”

4. “విశ్రాంతి దినమును
   పరిశుద్ధముగా
   ఆచరించుము.”

5. “నీ తండ్రిని నీ తల్లిని
   సన్మానించుము.”

6. “నరహత్య
చేయకూడదు.”

7. “వ్యభిచరింపకూడదు.”

8. “దొంగిలకూడదు.”

9. “అబద్ధముల
పలుకకూడదు.”

10. “పొరుగువానిది
ఏదియు
ఆశింపకూడదు.”



మోషే పర్వతముమీద దేవునితో
గడుపుచుండగా ప్రజలు
అహరోను చేత బంగారు
దూడను చేయించి దానిని
పూజించి దేవునికి
వ్యతిరేఖముగా పాపము చేశారు.
అందుచేత దేవుడు ప్రజలపై
మిక్కిలి కోపించాడు.



దూడను చేసి దానిముందు
నాట్యము చేయుచున్న ప్రజలను
చూచి మోషే కోపముతో
మండిపడి తన చేతులలో ఉన్న
పలకలను పగులగొట్టాడు. ఆ
దూడను అగ్నితో కాల్చి దానిని
పూజించిన దుష్టులను
చంపించాడు.

మొదటి పలకలవంటి రెండు పలకలను దేవుడు మోషేకు ఇచ్చాడు. ప్రత్యక్ష్యపు గుడారమును చేయించమని దేవుడు మోషేకు ఆజ్ఞాపించాడు. ఆ గుడారము దేవునికి నివాసస్థలము మరియు ఆయన ప్రజలు ఆయనను ఆరాధించు స్థలము. మేఘుస్తంభము మరియు అగ్నిస్తంభము దేవుడు వారికి తోడుగా ఉన్నాడు అను విషయమును సూచించుచున్నాయి.



వారు కనాను దేశమును సమీపించినపుడు, దేవుడు వాగ్దానము చేసిన ఆ దేశమును వేగు చూచుటకు మోషే పండ్రెండు మందిని పంపాడు. ఆ దేశమును వేగు చూసిన వారిలో యెహోషువ, కాలేబులు తప్ప మిగతావారందరూ ఆ దేశమును గూర్చి చెడ్డ సమాచారమును తెచ్చారు.



మిగతా పదిమంది సర్వసమాజముతో-
మేము సంచరించి చూచిన దేశము తన
నివాసులను భక్షించుదేశము; వారందరూ
ఉన్నతదేహులు. “మనము వారిని
జయించలేమని”
చెప్పి ప్రజలను
భయపెట్టారు.



దేవుడు తన
మహాశక్తిచేత వారిని
ఐగుప్తులోనుండి విడిపించిన
సంగతిని వారు మరచిపోయారు.

ప్రజలందరూ ఆ పదిమంది తెచ్చిన చెడ్డ సమాచారమును నమ్మి మరలా ఐగుప్తుకు తిరిగి వెళ్ళుటకు ఆలోచించారు. వారు మోషేను సయితము చంపుటకు ప్రయత్నించారు.



అప్పుడు దేవుడు ప్రజలతో "నలువది సంవత్సరములు మీరు అరణ్యములో తిరుగులాడుతారు, మీరు తృణీకరించిన దేశములో మీపిల్లలు, యెహోషువ, కాలేబులు మాత్రమే ప్రవేశిస్తారు" అని చెప్పాడు.



నలువది సంవత్సరములు

ఈ కథను మనము బైబిలులో

నిర్గమకాండము **15** అధ్యాయము నుండి
సంఖ్యాకాండము **14** అధ్యాయము వరకు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము.

ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.